# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 10 మే 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 310

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం



తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

**పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు**

**రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్**

**పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్**

హైదరాబాద్: ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.



# నేడు ప్రధాని మోడీ రాక

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**

హైదరాబాద్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.

ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



## 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు



2లో..

# రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

**అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



2లో..

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

మైనార్ బాలికపై అత్యాచారం జరిపినట్లు ఫిర్యాదు



2లో..

## భూముల ధరల పెంపు నిర్ణయం

రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్




## ఎట్టకేలకు తమిళనాడు

# ఉత్కంఠకు తెర

**తమిళనాడు కొత్త సిఎంగా విజయ్**

2లో..

- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం

'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం.

వేగుచుక్క

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర




చెన్నై,: తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు

ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్త్‌లు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

# రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్




సిద్దిపేట: అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

న్యూఢిల్లీ/ తిరువనంతపురం:తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగినప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజరయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమిష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ

హైదరాబాద్,

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసాలకు ప్రధాని వెళ్లే అవకాశముంది. ఇప్పటికే చంద్రబాబు, పవన్ నివాస మార్గాల్లో భద్రతా సిబ్బంది ప్రధాని కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పవన్ కళ్యాణం ముక్కు సర్జరీతో రెస్ట్ తీసుకుంటున్నారు. చంద్రబాబు శనివారం బెంగాల్ సిఎం సువేందు అధికారి ప్రమాణానికి కూడా హాజరయ్యారు.

## 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

జిల్లా కాలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్: 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్య

కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కారులో గ్యాస్ నింపుతుండగా మంటలు

**పేలుడు** ధాటికి రెండుకార్లు, టూవీలర్ దగ్ధం

కామారెడ్డి,మే9(ఆర్ఎన్ఎ): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఓ కారులో గ్యాస్ నింపుతుండగా ఒక్కసారిగా ట్యాంకు పేలింది. ఈ ప్రమాదంలో కారు పక్కన పార్కింగ్ చేసి ఉన్న మరో రెండు కార్లు, ద్విచక్రవాహనం దగ్ధమయ్యాయి. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు.

# తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని

టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.

# అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు



న్యూఢిలీ:భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

## 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి



విశాఖపట్నం రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

## ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

అమరావతి,మే9(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

హైదరాబాద్:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

# ఇంటర్, జేఈఈ మెయిన్స్, ఎస్ఎస్ సి ఫలితాలు ఏవైనా..

# " కాకతీయ నెం 1"

> "శిల్పి నేర్పరి అయితే ప్రతి రాయి శిల్పమే ! శిక్షణ సరైనదైతే ప్రతి విద్యార్థి మేధావే!! అని చాటుతూ అద్భుతమైన ఫలితాలను కాకతీయ విద్యా సంస్థ సాధిస్తూ, జిల్లాకు గర్వకారణంగా నిలుస్తుంది. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ, రేపటి పౌరులను మేధావులుగా తీర్చిదిద్దుతుంది. హై స్కూల్ స్థాయిలోనే ఐఐటి, మెడికల్, ఒలింపియాడ్ లలో విద్యార్థులకు విద్యను బోధిస్తూ, జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలలో విజయం కోసం యాజమాన్యం నిత్యం కృషి చేస్తుంది."

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్.**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో... స్టేట్ ఫస్ట్, సెకండ్ తో పాటు ఉత్తమ ర్యాంకులు కైవసం. ఇంటర్మీడియట్ ఫలితాలలో కాకతీయ విద్యార్థులు సత్తా చాటారు. స్టేట్ ఫస్ట్ సెకండ్ తో పాటు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఇంటర్ సెకండియర్లో స్టేట్ ఫస్ట్, ఫోర్త్ ర్యాంకులు, ఫస్టియర్లో ఇద్దరు విద్యార్థులు స్టేట్ సెకండ్ ర్యాంకులు, నలుగురు స్టేట్ నాలుగో ర్యాంకులు పొందారు. దీంతో కాకతీయ విద్యార్థులు జిల్లాకే గర్వకారణంగా నిలిచారు.

**సెకండియర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు.**

సెకండియర్ ఎంపీసీలో మృదుల స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగా, బైపీసీలో తుబా ఫాతిమా, బి. కావ్య నాలుగో ర్యాంకు సాధించారు. అంతేకాకుండా ఎంపీసీలో హమియా ఉమేమా, వై.గౌతమి ఆరో ర్యాంకు పొందారు. అలాగే డి. కౌచిత, ఏ. సంజన, సీహెచ్. వైష్ణవి, ఎన్ .రూపాని, కె.కీర్తి, టి.నిత్యశ్రీ, కె. అశ్రిత స్టేట్ ర్యాంకులు సాధించారు.

**ఫస్టియర్ ఫలితాల్లో...**

ఫస్టియర్ ఎంపీసీలో బి. మనోగ్న, ఆర్. అక్షిత స్టేట్ సెకండ్ ర్యాంకులు పొందారు. అలాగే ఎస్. భవాని, సాకేత్, ఇఖ్రా మహీన్, జేఎస్. రినిత్య మూడో ర్యాంకులు సాధించారు. ఏ. సాయి విఘ్నత, తమన్నా నాజ్, సిరి వేద స్టేట్ ర్యాంకులు పొందారు.

**అద్భుతమైన ఫలితాల వెనుక నిరంతర కృషి: చైర్మన్ సిహెచ్. విజయలక్ష్మి.**

శిల్పి నేర్పరి అయితే ప్రతి రాయి శిల్పమే ! శిక్షణ సరైనదైతే ప్రతి విద్యార్థి మేధావే!! అని, అద్భుతమైన ఫలితాల వెనుక నిరంతర పర్యవేక్షణ, అందరి కృషి ఉందనీ కాకతీయ విద్యాసంస్థల చైర్పర్సన్ సీహెచ్ విజయలక్ష్మి అన్నారు. విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల కృషి ఎంతగానో ఉందని పేర్కొన్నారు. 90 శాతం మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు, స్టేట్ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు.




## ప్రత్యేకమైన ప్రణాళికతోనే ఇంతటి విజయం.

ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 996/1000 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు నాకు చాలా గర్వంగా ఉంది. ఇంతటి మార్కులు సాధించడానికి అహర్నిశలు శ్రమించేదాన్ని, దీనికి తోడు మా కాకతీయ యాజమాన్యం నిరంతర పర్యవేక్షణ మరియు ప్రత్యేకమైన ప్రణాళిక, వ్యక్తిగత శ్రద్ధ, అధ్యాపకులు మాకు ఎల్లవేళల అందుబాటులో ఉండి మా డౌవుట్స్ క్లియర్ చేస్తూ, మా ఈ విజయానికి కారణమైన కాకతీయ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలయజేస్తున్నాను. భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాన్ని చేరుకొని నా తల్లిదండ్రుల యొక్క కోరికను నెరవేరుస్తాను.


M. Mrudhula

ఎం. మృదుల
(996/1000),
H.T. No. 2645200116.

## ఐఐటి/ నీట్ కోచింగ్ వల్లే స్టేట్ ఫస్ట్ ర్యాంక్.

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 468/470 మార్కులలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు ఆనంధంగా ఉంది. నేను కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలనందు చిన్నప్పటి నుంచి విద్యభ్యసించాను. నాకు కెవోఎస్ వారు అందిచిన ఐఐటి/ నీట్ కోచింగ్ వల్ల నేను ఈ రోజు 468/470 మార్కులు సాధించడానికి ఎంతో దోహదపడ్డది. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్స్ పై ఐఐటి కోచింగ్ వల్లే మంచి మార్కులు సాధించ గలిగాను.


S. Manogna

ఎస్. మనోజ్ఞ, (468/470)
హాల్. నం: 2645108214.

## సాఫ్ట్వేర్ ఇంజనీర్ అవుతాను..

- ఎస్. హేమ, AIR: 132.

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ర్యాంక్ "132" సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను ప్రతి రోజు ప్రణాళికాబద్ధంగా చదివేదానిని, పాఠశాల డైరెక్టర్ రామోజీరావు ఎప్పటికప్పుడు నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో సమీక్ష నిర్వహించి నాకు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. వాటి కారణంగానే నేను ఈ రోజు ఇంతటి అద్భుతమైన ర్యాంకం సాధించగలిగాను. నేను భవిష్యత్తులో టాప్ ఎన్ఐటి కాలేజీలో సి ఎస్ సి గ్రూప్ చేసి సాఫ్ట్వేర్ ఇంజనీర్ అవుతాను.


S. HEMA
AIR - 132
HT.NO- 260310043308

## జెయియి మెయిన్స్‌లో....

**ఆల్ ఇండియా ర్యాంక్స్ 132 సాధించిన హేమ.**

**90 శాతం పైగా 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.**

**ఐఐటి అడ్వాన్స్ కి 50 మంది కాకతీయ విద్యార్థులు అర్హత సాధించడం విశేషం.**

జాతీయస్థాయి పరీక్షలైన జెయియి మెయిన్స్ 2026 లో కాకతీయ విద్యార్థులు అత్యుత్తమ ఆల్ ఇండియా ర్యాంక్స్ సాధించారు. హేమ 132, రాఖీ 1763, రమాదేవి 2800, సంధ్య 2984, ఆర్థిక 4761, భరత్ 6430, శరత్చంద్ర 8388, అమృత వర్షిని 9461, సమీక్ష 9463, అత్రిజ్ 9955, తన్విత 10292 ర్యాంకులు సాధించి, తమ ప్రతిభను చాటారు. ఇలా 90 శాతం పైగా 10 మంది కాకతీయ విద్యార్థులు జెయియి మెయిన్స్- 2026 ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు పొందారు. ఇవే కాకుండా ఐఐటి అడ్వాన్స్ కి 50 మంది కాకతీయ విద్యార్థులు అర్హత సాధించడం జిల్లాకే గర్వకారణం. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ విజయలక్ష్మి, డైరెక్టర్లు రామోజీ రావు, తేజస్విని, రాజా తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

### కళాశాల యాజమాన్యం కృషి వల్లే...

- జీ. రాఖీ, AIR-1763.

జేఈఈ మెయిన్ ఫలితాలలో మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన 1763 ఆలిండియా ర్యాంక్ సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. నేను నా పాఠశాల చదువు జడ్పీహెచ్ ఎస్, ఇందలవాయి లో చదివాను. ఇంటర్ కాకతీయలో చదువుతూ, ఇంతటి అద్భుతమైన ర్యాంకు సాధించడానికి కాకతీయ కళాశాల యాజమాన్యం రామోజీరావు అన్ని వేశాల అందుబాటులో ఉండి కౌన్సిలింగ్ నిర్వహస్తు ఉండేవారు. కాకతీయ ఉపాధ్యాయ బృందం వారి అద్భుతమైన కోటింగ్ వలన ఈ ర్యాంకు సాధించగలిగాను. పాఠశాల స్థాయిలో ఎలాంటి అవగాహన లేకపోయిన ఈ కళాశాలలో చేరిన తర్వాత ప్రతి సబ్జెక్టులో పట్టు సాధించి ఇంతటి సాధించగలిగాను.


RAKHI
AIR - 1763
HT.NO - 260310061420

### కాకతీయ ఐఐటి/ నీట్ అకాడమీలో చదవడం వల్లే..

- ఆర్. రమాదేవి, AIR: 2800.

జేఈఈ మెయిన్ ఫలితాలలో నాకు 2800 ర్యాంక్ సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. కాకతీయ ఐఐటి/ నీట్ అకాడమీలో చదవడం వల్లే ఇంతటి విజయం సాధించడం జరిగింది. ప్రతి సబ్జెక్టుపై ఇంటర్ మరియు ఎంసెట్ స్థాయి లెక్చరర్ లతో మా కళాశాల డైరెక్టర్ లు రామోజీ రావు , తేజస్విని పర్యవేక్షణలో పక్కా ప్రణాళిక అమలు అయ్యేది. కెవోఎస్ లో ఐఐటి/ మెడికల్, ఇంటర్ లో ఐఐటీ కోచింగ్ తీసుకున్నాను. మా తల్లిదండ్రుల పూర్తి సహాయ సహకారాల వలన మరియు ఉపాధ్యాయుల నిర్విరామ కృషివలన నేను ఈ రోజు ఇంతటి అద్భుతమైన జాతీయ స్థాయి ర్యాంకుని సాధించగలిగాను. నా స్వీయ అనుభవంతో చెబుతున్న జాతీయస్థాయి పోటీ పరీక్షలలో రాణించాలంటే పాఠశాల స్థాయినుండే ఐఐటి ఫౌండేషన్ బోధించే పాఠశాలలు చదవడం వల్ల మంచి ర్యాంకు సాధించడానికి దోహదపడుతుంది.


RAMADEVI
AIR - 2800
HT.NO - 260310570127

### ఐఐటి/ మెడికల్ ఫౌండేషన్ శిక్షణ తో...

**- ఏ. అత్రిజ్, 9955.**

నేను స్కూలు స్థాయిలో కేవో ఎస్ లో చదివాను. కాకతీయ లో ఐఐటి/ మెడికల్ ఫౌండేషన్ శిక్షణ, ప్రతీరోజు ప్రతీ సబ్జెక్టుపై ఇంటర్ మరియు ఎంసెట్ స్థాయిలో విద్యాసంస్థల డైరెక్టర్లు రామోజీ రావు , తేజస్విని పర్యవేక్షణతో పక్కా ప్రణాళిక అమలు వల్లే అత్యుత్తమ ర్యాంకులు సాధించడం జరిగింది.


A. ATHRIJ
AIR 9955
HT.NO-260310041773

## పదో తరగతి ఫలితాల్లో..

**5 స్టేట్ ర్యాంకులతో సత్తా చాటిన విద్యార్థులు.**

ఎస్ఎస్ సి పరీక్ష ఫలితాలలో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు మారియా అరీష 589/600, సిహెచ్ వర్ష 588/600, బి. శ్రీకర్ 585/600, జాహ్నవి, 583/600, కె. అక్షర 583/600 మార్కులతో స్టేట్ ర్యాంకులతో సత్తా చాటారు.

**డైరెక్టర్ రామోజీ రావు మాట్లాడుతూ,**

కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో స్కూల్ స్థాయి నుండి ఐఐటి, ప్రణాళికా బద్దంగా ఉండటం వలన, స్కూలు తరువాత ఇంటర్మీడియట్ లో జాతీయ స్థాయి ఐఐటి, మెడికల్ పరీక్షలలో రాణిస్తు, అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారనీ అన్నారు. అందుకు 2025, 2026 ఐఐటి, జేఈఈ మెయిన్స్ ఫలితాలే నిదర్శనమని అన్నారు.

**డైరెక్టర్ సి. హెచ్. తేజశ్విని మాట్లాడుతూ,**

కేవలం ఇంటర్మిడియట్ చదువుతో జాతీయ స్థాయి ఐఐటి, మెడికల్ పరీక్షలలో రాణించలేరని, స్కూలు స్థాయి నుండే ఐఐటి ఫౌండేషన్, ఉదయం రెగ్యులర్ సిలబస్ తో పాటు మద్యాహ్నం ప్రతిరోజు ప్రతి సబ్జెక్టుని కాలేజి ఎంసెట్ స్థాయి లెక్చరర్ లతో శిక్షణ ఇప్పించడం ద్వారనే ఉన్నతమైన ర్యాంకులు సాధించగలుగుతారు అని తెలిపారు. అందుకే విద్యార్థుల తల్లి దండ్రులు స్కూలు స్థాయిలోనే త్వరపడాలనీ, తద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు.

### యాజమాన్యం నిరంతర కృషి వల్లే స్టేట్ ర్యాంకు.

**- అరిషా 589/ 600.**

పదవ తరగతి ఫలితాలలో 589/600 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించినందుకు నాకు చాలా గర్వంగా ఉంది. ఇంతటి మార్కులు సాధించడానికి అహర్నిశలు శ్రమించడంతో పాటు మా కాకతీయ యజమాన్యం నిరంతర పర్యవేక్షణ మరియు పుత్సరమైన ప్రణాళిక, వ్యక్తిగత శ్రద్ధ, ఆధ్యాపకులు ఎల్లవేళల అందు బాటులో ఉండి మా డవుట్స్ క్లియర్ చేస్తూ మా ఈ -విజయానికి కారణమైనారు. కాంతీయ విద్యా సంస్థల యాజమాన్యానికి నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాని చేరుకొని నా తల్లిదండ్రుల యొక్క కోరికెను నేరవెరుస్తాను. అలాగే భవిష్యత్తులో ఎంపీసీ విభాగాన్ని ఎంచుకొని గొప్ప ఇంజనీర్గా స్థిరపడాలని కోరుకుంటున్నాను.


Maria Areesha
589/600
H.T. No. 2605105880

### ప్రత్యేక ప్రణాళికలతో చదవడం వల్లే...

**- సిహెచ్. వర్ష... 588/600.**

పదవ తరగతి ఫలితాలలో 588/600 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించి నందుకు ఆనందంగా ఉంది. నేను కాకతీయ విద్యా సంస్థల యందు చిన్నప్పటి నుంచి విద్యనభ్యసించాను. కాబట్టి నేను ఉత్తమ మార్కులు సాధించడానికి ఎంతో దోహదపడింది.

**ఐఐటి, జేఈఈ మెయిన్స్**

కాకతీయ బలంపియాడ్ నందు తీసుకోవడం వలన పదవ తరగతి ఫలితాలలో 588/600 మార్కులు అవలిలగా సాధించ గలిగాను. ఇంతటి అద్భుతమైన మార్కులు సాధించడానికి పెదుతూ కారణం మా కాకతీయ డైరెక్టర్ వారి షెడ్యూలు మరియు ప్రత్యేక ప్రణాళికలు ఎప్పటికప్పుడు టెస్టులు నా విజయానికి కారణమయ్యారు. నేను ఇంటర్ లో ఎంపీసీ విభాగాన్ని ఎంచుకొని మంచి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలని కొరుకుంటున్నాను.


Ch. Varsha
588/600
H.T. No. 2605105562

### కాకతీయ యాజమాన్యం, అధ్యాపకుల ప్రోత్సాహంతో...

**- బి. శ్రీకర్.. 585/600.**

పదవ తరగతి ఫలితాలలో 585/600 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించి నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. కాకతీయ యాజమాన్యం మరియు అధ్యాపకుల ప్రోత్సాహంతో ఇంతటి విజయాన్ని నేను సాంధించగలిగాను. పాఠశాలలో కాకతీయ యాజమాన్యం వారు ప్రతి ఒక విద్యార్థిపైన ప్రత్యేకమైన శ్రద్ధ, వీక్లీ టెస్ట్ లు నిర్వహిస్తూ, ఎళ్ళవేళల ప్రోత్సాహంగా ఉండి ఈ విజయానికి కారకులు అయినారు..

కాకతీయ బలంపియాడ్ మ్కాల్లో స్కూలు స్థాయి నుండే ఐఐటి/ మెడికల్ కోచింగ్ ఇస్తూ, విద్యార్థులపై అను నిత్యం తమ పర్యా వేక్షన కలిగిన యాజమాన్యం ఉండటం వలన ఇంతటి అద్భుతమైన విజయాన్నీ సాందించగలిగాను.


B. Srikar
585/600
H.T. No. 2605106886

### డాక్టర్‌గా స్థిర పడతాను...

**- కె. అక్షర... 583/600.**

పదవ తరగతి ఫలితాలలో 583/600 మార్కులతో స్టేట్ ర్యాంకు సాదించినందుకు చాలా ఆనందంగా వుంది. కాకతీయ బలంపియాడ్ స్కూలు స్థాయి నుండే ఐఐటి ఫౌండేషన్, ఉదయం రెగ్యూలర్ సిలబస్ తోపాటు, మధ్యాహ్నం ప్రతి రోజ ప్రతి సబ్జెక్టుని కాలేజి ఎంసెట్ సాయి లెక్చరర్ లతో శిక్షణ ఇప్పించడం వలన నేను పదవ తరగతి ఫలితాలలో "మంచి మార్కులను సాధించగలిగాను.


K. Akshara
583/600
H.T. No. 2605104912

### అద్యాపకుల ప్రోత్సాహంతో..

**- జాహ్నవి..585/600.**

పదవ తరగతి ఫలితాలలో 585/600 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. కాకతీయ యాజమాన్యం మరియు అద్యాపకుల ప్రోత్సాహంతో ఇంతటి విజయాన్ని నేను సాదించగలిగాను. పాఠశాలలో కాకతీయ యాజమాన్యం ప్రతి ఒక్క విధ్యార్థిపైన ప్రత్యేకమైన శ్రద్ధ, మాకు ఎళ్ళవేళల ప్రోత్సాహంగా ఉండి ఈ విజయానికి కారకులు అయినారు.


Jahnavi
583/600
H.T. No. 2605104778

వేగుచుక్క

# ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి.






## సమిష్టి కృషితో విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి.

## కలెక్టర్ ఇలా త్రిపాఠి.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్ మే 09 :**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనాభా గణన, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణనచేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సిఎస్ దిశా నిర్దేశం చేశారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం జరిపించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం లోడింగ్ ఆన్ లోడింగ్ లో జాప్యం జరగకుండా సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వారికి భోజన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ పరిస్థితుల గురించి రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. జనాభా గణన ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న స్వీయ నమోదును అన్ని వర్గాల వారు స్వీయ గణన చేసుకునేలా కృషి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ, ఆశా వర్కర్లను కూడా భాగస్వాములు

చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు జిల్లాలో అత్యధిక మంది స్వీయ గణన పూర్తి చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై ఆసక్తిని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ జిల్లాలో వంద శాతం పూర్తయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ప్రవీణ్, డీఆర్డీఓ సాయన్న, డీఏఓ వీరస్వామి, డీఈఓ అశోక్, డీసీఓ శ్రీనివాస్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటా.. ఆదుకుంటా..



- అర్సపల్లి షార్ట్ సర్క్యూట్ బాధితులకు అర్బన్ ఎమ్మెల్యే పరామర్శ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయిన బీజేపీ నాయకురాలు మీరా వైచల్ కుటుంబానికి అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని అర్సపల్లి లో గల జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి, కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరా వైచల్ పిల్లల విద్యాభ్యాసానికి తన వంతు సహాయం ఉంటుందన్నారు. షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం కూడా వీలైనంత తొందరగా అందేలా చూడాలని ఆర్డీఓ రాజేంద్రప్రసాద్కు ఆదేశించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ధన్ పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ మఠం పవన్, బీజేపీ నాయకులు గడ్డం రాజు, పవన్ ముందడ, బంటు ప్రవీణ్, మేధరి శేఖర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ కీలక ప్రకటన..




ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో ఇకపై సులభంగా పేమెంట్లు చేయొచ్చు. ఈ సర్వీసుల్ని ఉచితంగానే పొందొచ్చు కూడా. ఎస్‌బీఐకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది కస్టమర్లు ఉన్న సంగతి తెలిసిందే.దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు, అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన భారతీయ స్టేట్ బ్యాంక్.. తాజాగా తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వల్ల చాలా మందికి ఊరట కలుగుతుందని చెప్పొచ్చు. ఇంతకీ ఈ బ్యాంక్ ఏ సర్వీసుల్ని తీసుకొచ్చిందనేది మనం ఇప్పుడు చూద్దాం. తాజాగా ఎస్‌బీఐ.. వర్చువల్ డెబిట్ కార్డు సర్వీసుల్ని అందుబాటులోకి తెచ్చింది. యోనో కస్టమర్లు ఇకపై ఈ సర్వీసుల్ని ఇప్పుడు ఇంటి దగ్గరి నుంచే పొందొచ్చు. యోనో యాప్ ద్వారా ఈ వర్చువల్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు.

ఫిజికల్ డెబిట్ కార్డు కోసం బ్యాంకుకు వెళ్లే పని లేకుండానే.. ఆన్‌లైన్‌లో ఈజీగా వర్చువల్ డెబిట్ కార్డు వస్తుంది. ఈ డెబిట్ కార్డు ఎలా పొందాలి? దీనితో కలిగే బెనిఫిట్స్ ఏంటి.. అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాల్ని ఇప్పుడు తెలుసుకుందాం.

మీరు ఎస్‌బీఐకి చెందిన యోనో యాప్ వాడుతున్నారా? ఈ యాప్‌తో తక్షణమే వర్చువల్ డెబిట్ కార్డు జనరేట్ చేసుకోవచ్చు. దాని ద్వారా క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ నిర్వహించుకోవచ్చు. అలాగే కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ కూడా చేయొచ్చు. ఇంకా కార్డు యూసేజ్ కస్టమైజ్ చేసుకోవ చ్చు. లిమిట్ సెట్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. రూపే, వీసా, మాస్టర్ కార్డ్ ఆప్షన్లలో లభిస్తుంది. మీరు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ వర్చువల్ డెబిట్ కార్డు వినియోగించుకోవచ్చు. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ క్షణాల్లో వస్తుంది. ఇ-కామర్స్ లావాదేవీల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్లను కూడా మొబైల్ ద్వారా చెల్లించవచ్చు. జీరో ఇష్యూయెన్స్ ఫీజు బెనిఫిట్ ఉంది. వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా లేవు. ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. మీరు యోనో యాప్ ఉపయోగిస్తున్నట్లయితే.. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ సేవలు పొందొచ్చు. ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఈ సేవలు పొందే వీలుంటుంది. క్షణాల్లోనే కార్డును జనరేట్ చేసుకోవచ్చు.



## ప్రభుత్వ బ్యాంక్ గుడ్‌న్యూస్.. పెరిగిన వడ్డీ రేట్లు..

దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబంధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరిమితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం. రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91 రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం.

# మహారాణా ప్రతాప్ విగ్రహ ఏర్పాటుకు కృషి.



- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



నగరంలో మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహారాణా ప్రతాప్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చరిత్రలో అత్యంత ధైర్యవంతుడైన రాజుల్లో మహారాణా ప్రతాప్ ఒకరన్నారు. స్వామిమాణం దేశభక్తి ధైర్య సాహసాలకు ఆయన ప్రత్యేకగా నిలిచారని కొనియాడారు. మొగల్ చక్రవర్తి అక్బర్ ఆధిపత్యానికి ఎదురుగా నిలిచి స్వాతంత్రం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ప్రధానంగా హల్దీ గాటి యుద్ధం ఆయన వీరత్వానికి గుర్తుగా నిలిచిందన్నారు. ఆయన రాజ్యం కోల్పోయిన ఆత్మగౌరవాన్ని కోల్పోలేదన్నారు శత్రువులకు తలవంచకుండా అడవుల్లో కష్టాలు పడుతూ జీవించాలని గుర్తు చేశారు. నేటి యువత మహారాణా ప్రతాప్ సింగ్ జీవిత నాదశంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బొందిల రజక సంఘం అధ్యక్షుడు బొందిల బలరాం సింగ్, కార్యదర్శి నరేష్ సింగ్ కోశాధికారి మహేందర్ సింగ్, ఉపాధ్యక్షుడు తులసిరాం, విజయ్ సింగ్, రమేష్ సింగ్, లఖన్ సింగ్, బీజేపీ కార్పొరేటర్ మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, నాయకులు పవన్ ముందడ, గోసేవ ప్రతినిధి ధాత్రిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం మొత్తానికి ఒకే ఖాతా..




కుటుంబ సభ్యుల్లో ఎంత మంది ఉంటే దాదాపు అన్ని బ్యాంక్ అకౌంట్లు ఉంటాయి. దీంతో మినిమమ్ బ్యాలెన్స్, ఛార్జీలు, నిర్వహణ వంటి అంశాల్లో ఇబ్బందులు వస్తుంటాయి. వాటన్నింటికి పరిష్కారం చూపేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకొచ్చింది. దీంతో 9 రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం. ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త రంగ సేవింగ్స్, కరెంట్ అకౌంట్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. బీఓబీ పరివార్ అకౌంట్ పేరుతో కొత్త సేవలు తెచ్చింది. బ్యాంక్ ఆఫ్ బరోడా బీఓబీ కే సంగ్ త్యోహార్ కి ఉమాంగ్ ఫెస్టివల్ క్యాంపెయిన్‌లో భాగంగా ద మై ఫ్యామిలీ మై బ్యాంక్ సెగ్మెంట్ సేవలు తీసుకొచ్చింది. దీని ద్వారా కుటుంబంలోని సభ్యులందరి ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పలు బెనిఫిట్స్ అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఎవరి ఖాతాను వారు నిర్వహించుకుంటారు. కానీ, ఖాతాల్లో కనీస త్రైమాసిక బ్యాలెన్స్ అనేది గ్రూప్ లేదా కుటుంబం పరంగా లెక్కించనుంది బీఓబీ. దీంతో ఒక్కో ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించాల్సిన అవసరం ఉండదు. ఈ అంశంపై బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైల్ లయబిలిటీస్, ఎన్ఆర్ఐ బిజినెస్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్ర సింగ్ నేగి పలు విషయాలు వెల్లడించారు. 'ఒకే కుటుంబంలోని సభ్యుల ఖాతాలు లేదా అనుబంధ కంపెనీల ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మా కస్టమర్లకు చాలా బెనిఫిట్స్ లభించనున్నాయి. బీఓబీ పరివార్ అకౌంట్ సెగ్మెంట్‌లో కుటుంబ సభ్యులందరు ఫ్యామిలీ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ తో లాభపడతారు. దీంతో ప్రతి ఖాతాలో త్రైమాసిక సగటు బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం ఉండదు. 115 ఏళ్ల బ్యాంక్ చరిత్రలో చూసుకుంటే ఒకే కుటుంబంలోని సభ్యులకు సేవందిస్తున్నాం. అర్హతలు ఇవే.. బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకోవాలంటే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు లేదా గరిష్ఠంగా 6 మంది తీసుకోవచ్చు. అందులో జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు, పిల్లలు, అత్తామామలు, మరదళ్లు, బావమర్దులు వంటి వారిని చేర్చుకోవచ్చు. అలాగే బీఓబీ పరివార్ కరెంట్ అకౌంట్ సెగ్మెంట్‌లో ప్రొప్రైటర్ షిప్, పార్ట్నర్ షిప్, ఎల్ఎల్‌పీ, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు వంటి వాటికి అర్హత ఉంటుంది. అవన్నీ ఒక గ్రూప్ కంపెనీ లేదా సిస్టర్ కంపెనీగా ఉండాలి. ఇందులో మూడు రకాల అకౌంట్స్ ఉంటాయి. డైమండ్, గోల్డ్, సిల్వర్ ఖాతాలు ఉంటాయి. ఆయా ఖాతాలను బట్టి మినిమమ్ బ్యాలెన్స్ ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్.. డైమండ్ ఖాతాకు రూ. 5 లక్షలు, గోల్డ్ ఖాతాకు రూ. 2 లక్షలు, సిల్వర్ ఖాతాకు రూ. 50 వేలు ఆపైన ఉండాలి.

# మద్యం మత్తులో డ్రైవింగ్ పై "కామారెడ్డి పోలీసుల ఉక్కుపాదం".

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**



మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కామారెడ్డి జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి మే 8 వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3,510 మందిపై కోర్టులు శిక్షలు విధించినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వెల్లడించారు. వీరిపై మొత్తం రూ" 42,01,000 జరిమానా విధించగా, 508 మందికి జైలు శిక్షలు ఖరారయ్యాయి. శిక్షల వివరాల ప్రకారం 499 మందికి ఒక రోజు నుంచి ఐదు రోజుల వరకు, తొమ్మిది మందికి వారం నుంచి 15 రోజుల వరకు జైలు శిక్ష పడింది. నేర తీవ్రత ఎక్కువగా ఉన్న ఇద్దరు నిందితులకు ఏకంగా 31 రోజుల జైలు శిక్ష విధించారు. కేవలం జరిమానాతో తప్పించుకోవడం సాధ్యం కాదని, మద్యం తాగి రోడ్డెక్కితే జైలుకు వెళ్లాల్సిందేనని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "మద్యం మత్తులో వాహనం నడపడం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, ప్రాణాలతో చెలగాటం. స్టీరింగ్పై ఉన్నది చేయి కాదు, యమపాశం. 'ఏం కాదులే' అనే ఒక్క క్షణిక నిర్ణయం కుటుంబాలను అనాథలుగా మార్చగలదు. నాన్న ఎప్పుడు వస్తావని అడిగే పసిపాప పిలుపు శోకంగా మారకూడదు" అని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్కు పాల్పడిన వారిపై ఒక రోజు నుంచి నెల రోజుల వరకు జైలు శిక్ష, జరిమానాలు విధించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరడం పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.